క్లుప్తంగా

గ్రామాల్లో విస్తృత ప్రచారం



కల్లుహోళలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

బొమ్మనహాళ్: మండలంలోని కల్లుహోళ, కల్లుదేవనహళ్లి, బండూరు గ్రామాల్లో మెట్టు విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన పథకాలను, చేసిన మేలు వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి, పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు ఈశ్వరరెడ్డి , ఎంసీహెచ్ రాజ్‌కుమార్, లోకేష్, పయ్యావుల సత్యన్న, యోగేశ్వరరెడ్డి, వీరన్నగౌడ్, విశ్వనాథ్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశులు, లక్ష్మీనారాయణ, జయరామ్‌రెడ్డి, వన్నూరుస్వామి, నాగరాజు, కోటేశ్వరరెడ్డి, జీఎం నాయుడు, గాదిలింగ, వంశీ . నుంకేష్, సుధాకర్ పాల్గొన్నారు.

జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం



కార్యకర్తల సమావేశం నిర్వహించిన నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం అని జెడ్పీటీసీ బొమ్మన్న అన్నారు. శుక్రవారం మండలంలోని మానిరేవు, బాలవెంకటపురం పంచాయతీల్లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ బొమ్మన్న, మండల కన్వీనర్ సర్వోత్తం మాట్లాడుతూ జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి, మేలును ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బాల వెంకటపురం ఎంపీటీసీ ధనుంజయ, నాయకులు గొల్ల మోహన్‌రెడ్డి, నగేష్, ఓబుళపతి, ఆంజనేయులు, గోపాల్, హనుమంతరాయుడు, మల్లన్న, రాజారెడ్డి, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

తనిఖీలతో అక్రమాలకు అడ్డుకట్ట



కారు డిక్కీని తనిఖీ చేస్తున్న ఎస్ఎస్‌టీ టీం సూపర్‌వైజర్ రాజశేఖర్

కూడేరు: వాహనాల విస్తృత తనిఖీలతో అక్రమంగా మద్యం, నగదు, ఓటర్లకు తాయిలాలు కోసం వస్తువులు తరలించకుండా అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్ఎస్‌టీ టీం సూపర్ వైజర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం సమీపంలో అనంతపురం - బళ్లారి ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఎస్ఎస్‌టీ టీం సూపర్ వైజర్, ఇతర సిబ్బంది వాహనాలను పరిశీలించారు.

సీఎం జగన్‌తోనే బోయలకు సముచిత స్థానం

బ్రహ్మసముద్రం: సీఎం వైఎస్ జగన్‌తోనే బోయలకు సముచిత స్థానం లభించిందని వైఎస్సార్‌సీపీ నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని తీటకల్లు , యనకల్లు గ్రామాల్లో వాల్మీకి కుటుంబాలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే వాల్మీకులకు సముచిత స్థానం లభించిందన్నారు. రాష్ట్రంలో వాల్మీకులను గుర్తించింది జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. వాల్మీకి ముద్దుబిడ్డ తలారి రంగయ్యను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహులు, వైస్ ఎంపీపీ బాదపల్లప్ప , మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డిపల్లి గోవిందు, వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ కొండాపురం రాము, నాయకులు భీంరాజ్ , ఎర్రిస్వామి, ఓబుళేసు, రాజన్న,లింగమయ్య , చెన్నమల్ల వాల్మీకి యువత మంజు, హరికృష్ణ , శ్రీకాంత్, అనిల్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల అత్యుత్సాహం



పెట్రోల్ బంక్ నిర్వాహకులతో తెలుగు తమ్ముళ్ల ఓవరాక్షన్

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లోని పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. బ్రహ్మసముద్రం మండలంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ప్రచారం ఉండడంతో కొందరిని అద్దెకు తెచ్చుకొని హడావుడి చేశారు. దీంతో అద్దె ద్విచక్ర వాహనాలపై బ్రహ్మసముద్రానికి వెళ్తూ పెట్రోల్ కొట్టించుకునేందుకు బంకు వద్ద సామాన్యులపై దురుసుగా ప్రవర్తించారు. దీంతో స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. అంతటితో ఆగకుండా పెట్రోల్ బంకు నిర్వాహకులతో గొడవపడ్డారు. గట్టిగా కేకలు వేయడంతో పెట్రోలు కోసం వచ్చిన వాహనదారులు, మహిళలు వెనుదిరిగి పోయారు. అమిలినేని సైన్యం అత్యుత్సాహంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జగనన్నతోనే 'సంక్షేమ' విప్లవం





కుందుర్పిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రంగయ్య, శంకరనారాయణ

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, రంగయ్య

కుందుర్పి: రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాల వరద పారిందని, త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కుందుర్పిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు తప్పెట్లు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. టీడీపీ నాయకుల కల్లిబొల్లి మాటలు నమ్మొద్దని, చంద్రబాబు అధికార దాహంతో బీజేపీ, జనసేన పార్టీలతో జతకట్టి అధికారం చేజిక్కించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారని, టీడీపీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. దేశ చరిత్రలో ఎవరూచేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడికులమత, పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ అందించి పేదలను అన్ని విధాలా ఆదుకున్నారని, మరోసారి జగనన్న సీఎం కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు.

తాగునీటి సమస్య తీరుస్తా: ఎమ్మెల్యే తనను గెలిపిస్తే కుందుర్పిలో నెలకొన్న నీటి సమస్యను అధికారం వచ్చిన 3 నెలల్లో పరిష్కరిస్తానని మహిళలకు ఎంపీ రంగయ్య హామీ ఇచ్చారు. కళసయ్య గుట్ట కాలనీలో సీసీరోడ్లు, కుందుర్పి పంచాయతీలో పెండింగులో ఉన్న లింకు రోడ్లను తారు రోడ్లుగా మారుస్తానన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక : కుందుర్పి, మహంతపురం గ్రామాలకు చెందిన లక్ష్మణమూర్తి, తలారి నరసింహులు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీ తలారి రంగయ్య వారికి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఈ.రాము, సొసైటీ అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, సర్పంచులు మారుతేశ్వరి,అతావుల్లా, జగన్, గోవిందమ్మ, వెంకటేష్, గంగాధర, విజయ్ ఎంపీటీసీలు గంగమ్మ, ఆర్ఎంపీ ఈరన్న, బసవరాజు నాయకులు మహిళా నాయకురాజు చందన శివాజీ, కురుబ సంఘం నాయకులు దొళస్వామి, ఆర్ఎంపీ బొమ్మయ్య, నాగరాజు, రామూర్తి, లక్ష్మణమూర్తి, కరిగానిపల్లి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన మహంతపురం,కుందుర్పి నాయకులు

పార్ట్‌టైం ఎమ్మెల్యే కేశవ్‌ను సాగనంపుదాం





హావళిగిలో భారీ ర్యాలీతో వెళ్తున్న ప్రణయ్‌రెడ్డి, ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఓ అవ్వను ఆప్యాయంగా అడుగుతున్న ప్రణయ్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి

విడపనకల్లు: త్వరలో జరగబోవు ఎన్నికల్లో పార్ట్ టైం ఎమ్మెల్యే కేశవ్‌ను సాగనంపుదామని, ప్రతి గడపకూ పథకాలతో మేలు చేకూర్చిన వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ రాయలసీమ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల గురించి పట్టించుకున్న పాపానపోలేదని, సొంత వ్యాపారాలపైన శ్రద్ధ చూపారే తప్ప.. ఏనాడూ ప్రజా సంక్షేమం పట్టించుకోలేదన్నారు. ఓడినా గెలిచినా నిత్యం ప్రజలకోసం నిరంతరం పరితపించే వ్యక్తి విశ్వేశ్వరరెడ్డి అని గుర్తు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని హావళిగి గ్రామంలో ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి గెలుపు కోసం విజయసంకల్పయాత్ర చేపట్టారు. ముందుగా పాల్తూరు నుంచి హావళిగి వరకు దాదాపు 4 కిలో మీటర్ల మేరకు పెద్ద ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రణయ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హావళిగిలో ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. మళ్లీ ప్రతి కుటుంబానికీ మరింత మేలు జరగాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై.విశ్వేశ్వరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని అభ్యర్థించారు.

టీడీపీకి ఓట్లడిగే దమ్ముందా..?

ప్రతి గడపకూ మేలు జరిగి ఉంటేనే వైఎస్సార్‌సీపీకి ఓటేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాదిరిగా చెప్పే దమ్మూధైర్యం టీడీపీకి నాయకులకు ఉందా అని ప్రణయ్‌రెడ్డి ప్రశ్నించారు. పాత గ్రామ పంచాయతీ వద్ద మెయిన్ బజారులో బహిరంగ సభలో ప్రణయ్‌రెడ్డి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనంతా పేదల అభివృద్ధి కోసమే పరితపించారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు వర్తింపజేశారన్నారు. చంద్రబాబు పాలనలో కరువు తప్ప.. అభివృద్ధి జరగలేదన్నారు. హావళిగి గ్రామంలో రూ. 1.50 కోట్లు ఖర్చు చేసి గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు వేయించి, గ్రామాభివృద్ధికి విశ్వేశ్వరరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. నీటి సమస్య తీర్చేందుకు రూ.16 లక్షలు వెచ్చించారన్నారు. రూ.7 కోట్లతో శాశ్వతంగా సమస్య పరిష్కరించేందుకు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపారన్నారు. ప్రతి రైతుకూ విద్యుత్ కనెక్షన్లు ఇప్పించారన్నారు. కరకముక్కల, హావళిగి, ఉరవకొండ, ఉండబండ గ్రామాలకు వెళ్లే రోడ్లను కేశవ్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ప్రజల పడుతున్న ఇబ్బందులను గుర్తించి విశ్వేశ్వరరెడ్డి సీఎం జగన్ దృష్టికి తీసికెళ్లి దాదాపు రూ. 4 కోట్లు ఖర్చు చేసి తారు రోడ్డు వేయించారన్నారు. నియోజకవర్గ పెద్ద కొడుకును అని చెప్పి యాభై రూపాయల విలువజేసే చీరలు పంపిణీ చేసి, మహిళలను అగౌరవపరిచాడన్నారు. మద్యం,డబ్బులతో ఓట్లు కొనొచ్చన్న కేశవ్ దురహంకారాన్ని మహిళలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ నాయకులు జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, ఎంపీటీసీలు రాజమ్మ, కురుబ కళావతి, సర్పంచు గీతమ్మ, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, బీసీ సెల్ నాయకులు కురుబ గిరిబాబు, నాయకులు రాజశేఖర్, రఘురాం, ఎఫ్ఏసీఎస్ చైర్మన్లు నరేంద్ర రెడ్డి, బోయ శ్రీరాములు, వడ్డే మడకశిర, ఆంజనేయులు, హనుమంతురెడ్డి, చెన్నారెడ్డి, కిషోర్‌రెడ్డి, శీనా స్వామి, బోయ మడకశిర, లక్ష్మీనారాయణ స్వామి, కురుబ రమేష్, హంపయ్య, ప్రసాదు, డిష్ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.



భారీ బైకు ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



రాయదుర్గంలోని సెయింట్‌మేరి చర్చిలో శిలువ మోసిన పాస్టర్



తగ్గుపర్తిలో ప్రార్థనలు చేయిస్తున్న పాస్టర్



విడపనకల్లులో యేసు సందేశాన్ని వినిపిస్తున్న దృశ్యం



కూడేరు: బేతనీయ చర్చిలో గుడ్‌ఫ్రైడే విశిష్టతను వివరిస్తున్న పాదర్ విక్టర్

రాయదుర్గంటౌన్: నియోజకవర్గ వ్యాప్తంగా చర్చిల్లో శుభ శుక్రవారం (గుడ్‌ఫ్రైడే) ప్రార్థనలు జరిగాయి. చర్చిల్లో శుభ శుక్రవారం ఆరాధనలకు క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కొత్త దుస్తులు ధరించి వృద్ధులు, చిన్నారులు, మహిళలు హాజరై బైబిల్ పఠనం, ప్రత్యేక పాటలు ఆలపించారు. ఆయా చర్చిల్లో శిలువ ఘట్టాలను ప్రదర్శించారు. పట్టణంలోని బీటీపీ రోడ్డులోని సెయింట్ మేరీమాత చర్చి, రాజీవ్‌గాంధీ కాలనీలోని కింగ్ ఆఫ్ షాలేమ్ క్రైస్ట్ చర్చి, జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్, క్రైస్ట్ చర్చి, 12వ వార్డులోని డాక్టర్ ఎస్ఆర్ జాన్ మెమోరియల్ బాపిస్టు చర్చి, నేసేపేటలోని ఎఫ్రాత ప్రార్థన మందిరం, గిల్గాలు చర్చి, బ్రదరన్ అసెంబ్లీ, హోసన్న ప్రార్థన మందిరాల్లో పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

శెట్టూరు: మండలంలోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. శెట్టూరు, కనుకూరు, అయ్యగార్లపల్లి, అనుంపల్లి, బచ్చేహళ్లి, లక్ష్మంపల్లి, కైరేవు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు సోమశేఖర్, విజయకుమార్, డేవిడ్, లక్ష్మన్న, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని పాలికి, వేల్పుమడుగు, విడపనకల్లు, కరకముక్కల, హావళిగి, పాల్తూరు, తదిర గ్రామాల్లో ఉన్న చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. విడపనకల్లు, ఉరవకొండలో గలీలయ, ఎఫ్రాతా ప్రార్థన మందిరాల్లో దైవ సేవలకులు ధనుంజయ, ప్రభాకర్ ఆధ్వర్యంలో యేసు క్రీస్తు పుట్టుకపై వివరించారు.

బెళుగుప్ప: మండల పరిధిలోని గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తగ్గుపర్తి, బెళుగుప్ప, కాలువపల్లి, గుండ్లపల్లి, గంగవరం తదితర గ్రామాల్లోని చర్చిలో వేడుకలు నిర్వహించారు.

కంబదూరు: మండలంలోని పలు చర్చిలలో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక సీఆండ్‌ఐజీ మిషన్ చర్చిలో పాస్టర్ జేమ్స్, ములకనూరు బెరాక చర్చిలో పాస్టర్ ప్రభుదాసు, తిమ్మాపురం సీఅండ్ఐజీ మిషన్ చర్చిలో పాస్టర్ ఎజ్రాల ఆధ్వర్యంలో జరిగిన గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు దినకర్, జాన్‌కాస్త్రీ, ప్రభుదాసు, ఎస్.పాల్, విజయ్‌కుమార్, జకరయ్య, జాకబ్ పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని జల్లిపల్లి, ముద్దలాపురం , కూడేరులోని బేతనీయ, కవనెంట్ చర్చిల్లోను, అరవకూరు, ఉదిరిపికొండ, కలగళ్ల చర్చిల్లో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను జరుపుకున్నారు. కూడేరులోని బేతనీయ చర్చిలో ఫాదర్ విక్టర్ గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యత వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.





ఉరవకొండలో గుడ్‌ఫ్రైడ్ సందర్భంగా ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్లు, హాజరైన క్రైస్తవులు

దళితుల్లో చీలిక తెచ్చేలా చంద్రబాబు కుట్ర



దళితులతో కలసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు దళిత వర్గాల్లో చీలిక తెచ్చేలా టీడీపీ అధినేత చంద్రబాబు కుట్ర చేస్తున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉంటూ అందరూ ఏకతాటిపై నడవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసం వద్ద నియోజకవర్గంలోని రాయదుర్గం అర్బన్, రూరల్, డి హీరేహాళ్, గుమ్మఘట్ట, బొమ్మనహాళ్ మండలాల దళిత ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కౌన్సిలర్ చందన రామాంజనేయులు, మాజీ జెడ్పీటీసీ వన్నప్పతో కలసి మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. దళితులంతా వైఎస్సార్‌పీపీ వెంటే నడుస్తున్నారని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. విభేదాలు సృష్టిస్తేనే టీడీపీకి ఓట్లు పడతాయని కొత్తనాటకాలకు తెర తీస్తున్నారన్నారు. కుట్రలు, కుతంత్రాలను ఏ ఒక్కరూ నమ్మవద్దని హితవుపలికారు. బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. సంక్షేమం నుంచి రాజ్యాధికారం వరకు పెద్దపీట వేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధే జగన్ లక్ష్యమని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో దళితులపై దాడులు జరిగాయన్నారు.


ప్రతి దళిత వార్డులోనూ సమావేశం..

ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ప్రతి దళిత వార్డుల్లోనూ సమావేశాలు నిర్వహించి, సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మెట్టు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ రెండోసారి ప్రమాణం చేసిన తక్షణమే గుర్తించిన ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతామన్నారు. రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ మాట్లాడారు. దళిత ద్రోహి చంద్రబాబు అని మండిపడ్డారు. దళితులంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉండాలని కోరారు. త్వరలో దళిత గర్జన నిర్వహిద్దామన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు గుమ్మఘట్ట కేఎం రాజు, ఉడేగోళం గోవిందప్ప, బేలోడు రామాంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

• 'ప్లేటు' ఫిరాయింపు..

- ఎన్నికల కోడ్ అంటూ టీడీపీ అభ్యర్థి భోజనాలకు బ్రేక్

కళ్యాణదుర్గం: పొద్దంతా ప్రచారంలో వెన్నంటే తిరిగి అలసి సొలసిన కార్యకర్తలు, నాయకులకు పట్టెడన్నం పెట్టలేక టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు 'ప్లేటు' ఫిరాయించారు. టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుందుర్పి రోడ్డులోని రాధాస్వామి ఆశ్రమం ఎదురుగా ప్రజా వేదిక పేరుతో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఉదయం నుంచి పార్టీ కార్యాలయానికి వచ్చే వారికి తొలుత టిఫెన్‌తో పాటు భోజనాలు పెడతామని ప్రగల్భాలు పలికారు. మొదట్లో కార్యకర్తల్లో ఉత్సాహం నింపి ప్రచారంలో తన వెంట తిప్పుకునేందుకు ఆర్భాటంగా మెనూ ప్రకటించారు. ఏకంగా వారంలో మూడు రోజుల పాటు బిర్యానీ, మిగిలిన రోజుల్లో మామూలు భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తనకు అనుకూలంగా ఉన్న పత్రికలు, టీవీ ఛానళ్లలో పబ్లిసిటీ చేయించుకున్నారు. నాల్గో విడతలో ఎన్నికలు నిర్వహిస్తుండడంతోఎందుకు ఖర్చు పెట్టాలనుకున్నాడో ఏమో కానీ ప్రజావేదిక వద్ద భోజనాలకు బ్రేక్ ఇచ్చారు. ఉమానగర్‌లోని తాత్కాలిక ఇంటి వద్ద మాత్రం తనతో పాటు వచ్చే సీనియర్ నేతలకు మాత్రమే భోజన వసతి కల్పిస్తున్నారు. ఇంత మాత్రానికి ఇంత ఆర్భాటమెందుకు అమిలినేనీ..అని సొంత పార్టీ కార్యకర్తలే అనుకుంటున్నారు.



ఎన్నికల కోడ్ ఉందంటూ టీడీపీ అభ్యర్థి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

సంక్షేమ పథకాలే విజయ సోపానాలు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మెట్టు

- ఎన్నికల ప్రచారంలో మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలవుతాయని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో స్థానిక కౌన్సిలర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, పార్టీ నాయకుడు పొరాళ్ల శివతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో ఏ గడప తాకినా జగన్ సంక్షేమ పాలనకు జనం జై కొడుతున్నారన్నారు.త్వరలో జరగబోవు ఎన్నికల్లో మీ ఓటు ఎవరికి అని ప్రజలను అడిగితే జగన్ కే అంటూ జనం చెప్తున్నారన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని అపద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు.

నాడు–నేడు అనేలా అభివృద్ధి చేసి చూపుతా..

కొంతమంది తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవరు దొంగలో, ఎవరు మంచి నాయకులో ప్రజలకు తెలిసిందేనన్నారు. తనను గెలిపిస్తే వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత నాడు–నేడు అనేలా రాయదుర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాలన్నదే నా సంకల్పమన్నారు. రాయదుర్గంలో జీన్స్ ఉత్పత్తుల్లో నూతన కళ తీసుకువస్తానన్నారు. పట్టణంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థకు శశ్వత పరిష్కారం చూపేలా కృషి చేస్తామన్నారు. అంతర్గత రోడ్లు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీలక్ష్మి, గౌని లావణ్య, శారదమ్మ, పైతోట సంజీవ, బండి అజయ్, పార్టీ నాయకుడు వరకూటి హంపారెడ్డి, కురుబ సంఘం అధ్యక్షులు గురుమల రాజు, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, బాబు, వార్డు ఇన్‌చార్జు తిమ్మరాజు, కొలిమి ఆనంద్, నిజామ్, పవన్, గంగాధర, స్థానిక వార్డు వైఎస్సార్‌పీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక నిఘా



డి హీరేహాళ్‌లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం (డి హీరేహాళ్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక నిఘా పెంచామని డీఎస్పీ బీ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం డీ హీరేహాళ్, ఓబుళాపురం, మురడి, కల్యం గ్రామాల్లో రూరల్ సీఐ ప్రసాద్‌బాబు, స్థానిక ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. అల్లర్లకు పాల్పడుతున్న వారిని గుర్తించి, బైండోవర్ చేశామన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి గ్రామాల్లోనూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా తుపాకులు, మరణాయుధాలతో పట్టుబడితే జైలుకు పంపుతామన్నారు. ఇప్పటికే మద్యం , నగదు అక్రమ రవాణా జరగకుండా అడ్డుకట్ట వేస్తామన్నారు. మండలం మొత్తం సరిహద్దులో ఉండడంతో పటిష్ట నిఘా పెంచామన్నారు. కార్యక్రమంలో కణేకల్లు, గుమ్మఘట్ట ఎస్ఐలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బీఎస్ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మనోజ్‌కుమార్, రాజన్‌త్యాగి, కుల్దీప్‌సింగ్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.